స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 56 | బుధవారం, 15 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 56 | WEDNESDAY, JULY 15, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



ఆంధ్రప్రదేశ్‌లో 'సర్' గడువు పొడిగింపు 2

## ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనులు


# త్వరగా ప్రారంభించండి

- ఫ్యూచర్ సిటీ'బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు
- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి
- భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, జులై14:** రీజినల్ రింగు రోడ్డు (ఆరఆరఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆరఆరఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆరఆరఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి విదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్'విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు'శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు మిగతా 2లో..

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఎయిర్‌పోర్టులు



- ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం
- ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జులై14 :** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అం తర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్‌కు నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో మిగతా 2లో..

# నగరంలో మరో అవినీతి తిమింగలం

- హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో ఏసీబీ సోదాలు
- కార్యాలయం, సన్నిహితుల ఇళ్లలోనూ తనిఖీలు
- డబ్బుల కట్టలు, నగలు, కీలక పత్రాలు స్వాధీనం
- ఆదాయానికి మించి ఆస్తులు, బంగారం, వెండి, నగదు కూడబెట్టినట్టు గుర్తింపు



2లో..




## నాణ్యమైన, నిరంతరాయ

# విద్యుత్ సరఫరా

- రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు
- ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య):**

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్‌లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ మిగతా 2లో..



# ముద్రగడ కన్నుమూత

- గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో ఇబ్బందిపడుతున్న పద్మనాభం
- ఇటీవలే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిక
- చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస
- తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు నేతల సంతాపం

2లో..

## వచ్చే ఏడాది పోలవరం

# పూర్తి కావాల్సిందే

- పర్యాటకంగా పోలవరం ప్రాంతం అభివృద్ధి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు
- నెలవారీ ఆర్థిక నివేదికతో దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానం

**అమరావతి, జులై14 (వార్త వేదిక సూర్య):**

వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని, అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధిపై తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవిక్షా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు సహా పరిసర ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపై ఇరిగేషన్ శాఖ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన కీలకంగా చర్చించారు. ఈ మేరకు ప్రాజెక్టు పనులకు అనుబంధంగా పర్యాటక పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పోలవరం నుంచి ఎగువన ఉన్న భద్రాచలం సవిపం వరకు పర్యాటక అభివృద్ధిపై అధికారులతో కీలక చర్చ జరిపారు. ఏపీ పరిధిలో గోదావరి నదికి, ప్రాజెక్టుకు ఇరువైపులా పర్యాటక అభివృద్ధిపై దిశానిర్దేశర చేశారు. సమృద్ధిగా నీటి వనరులు, పచ్చని కొండలు, అటవీ ప్రాంతాలతో పోలవరం మంచి పర్యాటక కేంద్రంగా నిలిచే అవకాశం ఉందని అధికారులకు సీఎం తెలిపారు. పలు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పర్యాటక మిగతా 2లో..





## ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా

# పంటల ప్రణాళిక

- మెట్ట పంటలకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన

2



## బోనాలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

2లో..

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్ అధికారులతో సజ్జనార్ సమీక్ష



## ఎన్యుమరేషన్ ఫారాలు

# అందజేయండి

2

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

## ముద్రగడ కన్నుమూత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

## 'సర్' గడువు పొడిగింపు

అమరావతి, (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణషెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24 వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2026 జులై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు బీఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా పూర్తి చేయనున్నారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి ప్రక్రియలు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## వచ్చే ఏడాది పోలవరం పూర్తి కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

రంగంలోనూ పోలవరం ఖ్యాతిని చాటేలా ప్రణాళిక ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రివర్‌ఫ్రంట్ టూరిజం, అడ్వెంచర్ టూరిజానికి ఈ ప్రాంతం అత్యంత అనుకూలమని నిప్పాన్ కోయి ఇండియా సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్‌కు సమృద్ధిగా ఉన్న అవకాశాలను ఆయనకు వెల్లడించారు. అనంతరం కేబుల్‌స్టేడ్ బ్రిడ్జి డిజైన్, స్పిల్‌వే బ్యూటిఫికేషన్‌తో పాటు మాస్టర్ ప్లాన్‌పై ఆ సంస్థ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే పోలవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధిపై కీలక విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

### నెలవారీ ఆర్థిక నివేదికతో దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటి వరకు అమలు చేయని సరికొత్త పరిపాలనా విధానానికి నాంది పలికిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఆర్థిక నివేదికలు వార్షిక ప్రాతిపదికన మాత్రమే రూపొందించే ఆనవాయితీ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రతి నెలా "నెలవారీ ఆర్థిక నివేదిక (ఓనీనిబిష్ట్రశ్రీy ఇఞనీనినీఎతిఞ ఛీవజూనీతీబి)" రూపొందించే వినూత్న విధానాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ నెలవారీ ఆర్థిక నివేదిక ద్వారా రాష్ట్రంలోని అన్ని శాఖల పనితీరు, ఆదాయ'వ్యయాలు, అభివృద్ధి సూచికలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించే అవకాశం లభిస్తుందని వివరించారు. ఇది కేవలం ఒక నివేదిక మాత్రమే కాకుండా, ప్రభుత్వ పరిపాలనకు దిశానిర్దేశం చేసే ప్రామాణిక పత్రంగా నిలుస్తుందని తెలిపారు.

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు వెంటనే ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఎయిర్‌పోర్టుల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలోఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణసంస్థలు (ఈTక్ష)నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైనప్రతిపాదనలుసమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీ ధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులనుకలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవుపలికారు. విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేనంతత్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్ర సృష్టించిందని ఆయన అభినందించారు. ఇంతత్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరేస్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలావిమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకుసమాధానమిచ్చారు.

# ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మడు జిల్లాల్లో పర్యటించనున్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ భూమిపూజ చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా సెల్ తయారీ యనిట్‌ను ప్రారంభించనున్నారు. అలాగే వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీకి బయలుదేరుతారు. 12:15 గంటలకు ఫ్యూచర్ సిటీలోని అమెజాన్ డేటా సెంటర్ వేదికకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12:15 నుంచి 12:45 గంటల మధ్య అమెజాన్ డేటా సెంటర్‌కు భూమిపూజ చేస్తారు. అనంతరం 12:50 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లికి పయనమవుతారు. మధ్యాహ్నం 1:15 గంటలకు దివిటిపల్లి చేరుకుని, 1:20 నుంచి 2:20 గంటల మధ్య అమరరాజా సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం, ప్లాంట్ సందర్శన, అనంతరం ప్రసంగం చేయనున్నారు. ధ్యాహ్నం 2:20 గంటలకు దివిటిపల్లి నుంచి వనపర్తి జిల్లా కొత్తకోటకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్ బయలుదేరుతారు. మధ్యాహ్నం 2:40 గంటలకు కొత్తకోటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2:45 నుంచి 3:45 గంటల మధ్య బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం 3:45 గంటలకు కొత్తకోట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

# నగరంలో మరో అవినీతి తిమింగలం

హైదరాబాద్, జులై14 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం రేగింది. హెచఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగాయి. బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిన నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్లు చీఫ్ ఇంజినీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలకు దిగారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి. ఇప్పటికే రవీందర్ నివాసంలో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆస్తుల పత్రాలతో పాటు, వివిధ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను అధికారులు గుర్తించారు. రవీందర్ నివాసంలో బ్యాంకు లాకర్లను గుర్తించినట్లు సమాచారం. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగాయని తెలుస్తోంది. హెచఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు ముగిశాయని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు. ఈ సోదాల్లో అతని వద్ద ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు భారీగా గుర్తించినట్లు తెలిపారు. సోదాల అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర అక్రోపోలిస్‌లో 3 ఫ్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మడు ఫ్లాట్లు కొనుగోలు చేసినట్లు కనుగొన్నామని చెప్పారు. మసీద్ బండలో నాలుగు అంతస్తుల భారీ భవనం, జడ్చర్లలో 7 ప్లాట్లు, కొండాపూర్‌లో రెండు ప్లాట్లు ఉన్నాయని వివరించారు. శంషాబాద్, షాబాద్ పరిధిలో 4 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు తమకు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొన్నారు. సోదాల్లో అర కిలో బంగారం, వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్టానిక్ గ్యాడ్జెట్స్ సీజ్ చేశామని అన్నారు. అలాగే బచ్చు రవీందర్ పేరిట ఉన్న 4 బ్యాంక్ లాకర్లను గుర్తించి.. వాటిని ఫ్రీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆస్తులతో పాటు ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.

# ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయండి

హైదరాబాద్, జులై14 (వార్త వేదిక సూర్య):

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఎన్యూ రేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బిఎల్ఒలకు వెంటనే అందజేసి యొక్క అమూల్యమైన ఓటుహక్కును కాపాడుకోవాల ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బిఎలఒలు అందజేసిన ఫారాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పూరించి, ఫోటోలను అతికించి బిఎలఒలకు అందించాలని సిఇఒ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటర్ సంతకం, తేదీతో పాటు బి ఎలఒల సంతకం ఉండేలా చూసుకోవాలని సూచించారు. బిఎలఒలు ఓటర్లకు అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బిఎలఒలకు ఇవ్వాలని, మరొకటి ఓటర్ భద్రపరుచుకో వాలని పేర్కొన్నారు.

పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బిఎలఒలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఓటరు పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబి తాలో ఓటర్ వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అటువంటి వివరాలను లేకపోయిన ప్రస్తుత వివరాల తో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎలఒలకు అందజేయా లన్నారు. రాష్ట్రంలోని మొత్తం3,38,26,448 మంది ఓటర్ల లో ఇప్పటివరకు 1,66,70,610 మంది ఓటర్లు తమ ఎన్యూ మరేషన్ ఫారమ్‌లను సమర్పించారు. సర్ ప్రక్రియ జూన్ 25 నాడు ప్రారంభమైందని, మరో పది రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుందని, ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బిఎలఒలకు అందజేయాలని సూచించారు.

# ఎల్‌నినో పరిస్థితులకనుగుణంగా పంటల ప్రణాళిక

హైదరాబాద్, జులై14 (వార్త వేదిక సూర్య):

ఈ రోజు నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ, హైదరాబాద్ సంచాలకురాలుస్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి . సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకులు రాహుల్ రాజ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నీటిపారుదల శాఖ ఇంజినీర్'ఇన్'చీఫ్ మధుసూదన్ రావు, భూగర్భ జలాల శాఖ సంచాలకులు లక్ష్మణ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి, ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి, భారత నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురేష్, మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కె.వి. రావు, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప పాల్గొన్నారు.




# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించా రు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారం భోత్సవాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అద నపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస రావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎసఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్, జులై14 (వార్త వేదిక సూర్య):

ఆషాడ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాడ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీ క్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబ స్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పె ట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్న ట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలు సు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కు పాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘ టాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చే స్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబ ద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్ర భుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

## ఊరూరా బీఆర్ఎస్ కుట్రలపై ప్రచారం

- కెసిఆర్ హయాంలోనే కూలిన కాళేశ్వరం
- కేంద్ర నిపుణులు సూచనల మేరకు నీటి విడుదల
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, జులై14 (వార్త వేదిక సూర్య):



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని బీఆరఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆరఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆరఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆరఎస్‌పై మండిపడ్డారు. ఎన్డీఎసఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఎన్డీఎసఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా రంగాలకు సంబంధించిన నిపుణులు రైతులకు ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై సూచనలు చేశారు.






## మార్కండేయ నగర్ ఓటర్ల పోలింగ్ కేంద్రం మార్పు కోరుతూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి

రాజేంద్రనగర్, జులై 14 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీ ఓటర్ల పోలింగ్ కేంద్రం మార్పు అంశంపై బీఆర్ఎస్ పార్టీ కాలనీ నాయకులు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కాలనీలో సుమారు 300 నుంచి 400 మంది ఓటర్లు నివసిస్తున్నప్పటికీ, 2002లో ఓటరు నమోదైన పలువురు ఇప్పటికీ శివరాంపల్లి పోలింగ్ కేంద్రానికే కేటాయించబడ్డారని వివరించారు. ప్రస్తుతం కాలనీకి అత్యంత సమీపంలో బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉన్నా పాత ఓటర్ల పోలింగ్ కేంద్రంలో మార్పు జరగలేదని తెలిపారు. ఈ కారణంగా స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఒకే కాలనీలోని ప్రజలు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి మార్కండేయ నగర్ కాలనీకి చెందిన ఓటర్లందరినీ సమీపంలోని బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రానికి మార్చేలా సంబంధిత ఎన్నికల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి భాస్కర్, ఎస్. మల్లేష్, గంజి ధనంజయ్, బి. శివ, ఉడుత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాల నింపివేతకు విస్తృత కార్యక్రమం

రాజేంద్రనగర్, జులై 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ప్రేమావతిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఎస్ఐఆర్ ఫారాలను నింపించారు. ప్రతి బస్తీలో ఓటర్లకు ఫారాల ప్రాముఖ్యతను వివరించి, నమోదు ప్రక్రియలో సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్లకాడి చంద్రశేఖర్, గోల్కొండ లేవిరాజ్, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్, అనిల్ కుమార్, రాము, నరేష్, ఎరుకలి అశోక్, నవీన్, పవన్ కళ్యాణ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి కృషి చేశారు. ప్రజల ఓటరు హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పార్టీ పూర్తి స్థాయిలో పనిచేస్తోందని నాయకులు తెలిపారు.

## అల్లాపురం గోపాల్ రావుకు అభినందనలు తెలియజేసిన పలువురు బిజెపి నాయకులు, అభిమానులు

కూకట్ పల్లి, జూలై 14 (వార్త వేదిక సూర్య):



రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా నియమితులైన అల్లాపురం గోపాల్ రావుకు మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు కరుణాకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు కనక చంద్రం, బీజేవైఎం నాయకులు హరీష్ యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, రాహుల్ తేజ, వివేక్, రాజేందర్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ తనకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన డీఈఓ వెంకటేష్ వార్లి..





గుణాత్మక విద్యే లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచన

రాజేంద్రనగర్, జులై 14 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేష్ వార్లి మంగళవారం సందర్శించి శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రిసోర్స్ పర్సన్లు అందిస్తున్న శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా ఉందని ప్రశంసించారు. శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులు, వినూత్న బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా బోధన ఉండాలని, గుణాత్మక విద్య అందించడమే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూసి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసా గించాలని సూచించారు. తదుపరి రాజేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి నాలుగో తరగతి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి చదువు, అవగాహన స్థాయిని తెలుసుకున్నారు.

ఉపాధ్యాయురాలు దీపికతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బోధన, విద్యార్థులలో కనిపిస్తున్న పురోగతిని అభినందించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేష్ వార్లి, మండల విద్యాధికారి శంకర్ రాథోడ్తో పాటు విద్యాశాఖ అధికారులు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బులెట్ ట్రైన్ భూసేకరణపై గ్రామస్తులకు అండగా తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడ గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు బులెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో తమ భూములను సేకరిస్తున్నారని, తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యపై పూర్తి వివరాలు తెలుసుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ నాయకులు, బాధిత రైతులు, మండల నాయకులతో కలిసి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయానికి వెళ్లి సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్తుల భూములు, హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం చూపించాలని కోరారు. సంబంధిత అధికారులతో చర్చించి, గ్రామస్తులకు న్యాయం జరిగేలా అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తోకల శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు, రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవం



పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్

కుత్బుల్లాపూర్, జూలై 14 (వార్త వేదిక సూర్య):

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూన మాలక్ష్మీనగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ 20 వార్షికోత్సవానికి బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వార్షికో త్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి, కూన మహాలక్ష్మి నగర్ కమిటీ అధ్యక్షులు ఎర్ర లక్ష్మయ్య, వెంకటేష్, శ్రీనివాస్, గిరిబాబు, హనుమయ్య, దుర్గయ్య, గుంజ నరసింహ, శివ, యాదగిరి, రంగయ్య, వెంకట్, తిరుపతయ్య, స్వామి, విట్టల్ ముదిరాజ్, విట్టల్ గౌడ్, రాజేష్ సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూలై 14(వార్త వేదిక సూర్య)

మోహమ్మద్‌గూడా ప్రాంతంలో ఇటీవల మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి జీహెచ్ఎంసీ ఏఈ వేణు తో కలిసి డ్రైనేజీ, వాటర్‌లైన్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ లైన్లు సరిగా లేకపోతే భవిష్యత్తులో కొత్త రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్న ఆమె, ముందుగా జలమండలి అధికారులతో సమన్వయం చేసి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించిన తర్వాతే సీసీ రోడ్డు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం నామాలగుండ ప్రాంతంలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో రహదారులకు అడ్డుగా పెరిగిన భారీ చెట్ల కొమ్మల తొలగింపు పనులను పరిశీలించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా హార్టికల్చర్ శాఖతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాల పరిసరాల్లో లేదా ఊరేగింపు మార్గాల్లో రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, ప్రమాదకరమైన కొమ్మలు ఎక్కడైనా ఉంటే ప్రజలు, ఆలయ కమిటీలు వెంటనే మా



కార్యాలయానికి సమాచారం అందించాలి. హార్టికల్చర్ శాఖతో సమన్వయం చేసి తక్షణమే వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వేణు, హార్టికల్చర్ శాఖ సిబ్బంది, నాయకులు జాకీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును కాపాడుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం : సోమ శ్రీనివాస్ గుప్త

రాజేంద్రనగర్,జులై 14 ( వార్త వేదిక సూర్య ) :

ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు... మన భవిష్యత్తును నిర్ణయించే గొప్ప హక్కు. ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఈ అమూల్యమైన హక్కును పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఈ నెల 24వ తేదీ తుది గడువు మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఇంకా దరఖాస్తు సమర్పించని వారు ఆలస్యం చేయకుండా వెంటనే తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) వద్ద నుంచి ఫారం తీసుకుని పూర్తి చేసి సమర్పించాలని కోరారు. ఒక ఓటు దేశ దిశను మార్చగలదు... ఒక నిర్లక్ష్యం మన హక్కును కోల్పోయేలా చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం తమ ఇంట్లోని అర్హులందరి ఓటరు వివరాలు సరిగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించాలని సూచించారు. యువత, మహిళలు, ఉద్యోగులు, వృద్ధులు, ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్ఓలు, ఎన్నికల అధికారులు లేదా స్థానిక ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఓటు విలువైనదే. మన హక్కును మనమే కాపాడుకుందాం. ఈ నెల 24వ తేదీ లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం అని సోమ శ్రీనివాస్ గుప్త ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూలై 14(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్, మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం అమలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలతో ఫారాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా సేవలు అందించాలని, ఫారాల పరిశీలనను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, పాకసాయి, సుంకు రాంచందర్, సురేష్, నితీష్, బాబా, ఇమ్రాన్, అంజాద్, బకర్, అహ్మద్, సాయి, వినోద్, చారి, శైలెందర్, రోహిత్, మంజుల, రేణుక, గీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులతో తోకల శ్రీనివాస్ రెడ్డి సమీక్ష

రాజేంద్రనగర్, జులై 14 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యలు, మ్యాన్‌హోల్ కవర్ల దుస్థితి, పారిశుద్ధ్య లోపాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కాలనీలో తలెత్తే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి బస్తీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు ఈ నెల 24వ తేదీ తుది గడువు మాత్రమే ఉంది

### ఓటు హక్కును కాపాడుకుందాం 1వ వార్డు కౌన్సిలర్ సదువు శ్రీలత రామ్ చందర్ ముద్రాజ్,

మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు ,జులై 14 ( వార్త వేదిక సూర్య ) :

ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు... మన భవిష్యత్తును నిర్ణయించే గొప్ప హక్కు. ప్రతి భారత పౌరుడి అమూల్యమైన హక్కును పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని1వ వార్డు కౌన్సిలర్ సదువు శ్రీలత రామ్ చందర్ ముద్రాజ్ , అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఈ నెల 24వ తేదీ తుది గడువు మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఇంకా దరఖాస్తు సమర్పించని వారు ఆలస్యం



చేయకుండా వెంటనే తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) వద్ద నుంచి ఫారం తీసుకుని పూర్తి చేసి సమర్పించాలని వారు కోరారు. ఒక ఓటు దేశ దిశను మార్చగలదు... ఒక నిర్లక్ష్యం మన హక్కును కోల్పోయేలా చేస్తుంది" అని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం తమ ఇంట్లోని అర్హులందరి ఓటరు వివరాలు సరిగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించాలని సూచించారు. యువత, మహిళలు, ఉద్యోగులు, వృద్ధులు, ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్ఓలు, ఎన్నికల అధికారులు లేదా స్థానిక ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఓటు విలువైనదే. మన హక్కును మనమే కాపాడుకుందాం. ఈ నెల 24వ తేదీ లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం అని అని1వ వార్డు కౌన్సిలర్ సదువు శ్రీలత రామ్ చందర్ ముద్రాజ్ , చిలుకూరు ప్రజలకు పిలుపునిచ్చారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 56
బుధవారం 15, జులై 2026




## ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఐఆర్ కార్యక్రమం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 14(వార్త వేదిక సూర్య)

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఐఆర్ కార్యక్రమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద బీఎల్ఓ అఖిలతో కలిసి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి అర్హ పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఓటర్లు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సరిచేసుకోవాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ గారి సూచనల మేరకు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ విద్యార్థినికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో సీటు

నల్లగొండ బ్యూరో, జూలై 14 (వార్తా వేదిక సూర్య )



ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని కల్లెట్ల సింధు ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వారు నిర్వహించిన పీజీ ఎంట్రెన్స్ పరీక్ష రాసి మ్యాథమెటిక్స్ విభాగంలో సీటు సాధించింది. చండూరు గ్రామానికి చెందిన విద్యార్థిని కల్లెట్ల సింధు పేద, మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సంపాదించడం పట్ల ఆమె తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల విద్యార్థిని సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సంపాదించడం పట్ల కళాశాల మ్యాథమెటిక్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, వెంకట్, గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సుంకరి రాజారామ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు కళాశాల విద్యార్థిని సింధుకు అభినందనలు తెలియజేశారు.

## విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ నిర్వహణలో పూర్తిగా విఫలం

### -బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ జూలై 14(వార్త వేదిక సూర్య):-



విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ....పాఠశాలలు తెరచి నెల రోజులు దాటినా కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. విద్యాశాఖను తన వద్దే ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, వాటిని నిర్వీర్యం చేసే విధంగా పాలన సాగుతోంది అని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, ఇతర అవసరమైన సౌకర్యాలను తక్షణమే అందించాలి. విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గం తరపున డిమాండ్ చేశారు

# పది ఏళ్లుగా ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేదు.. ఈ ఏడాది నోటు పుస్తకాల జాడే లేదు

### సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

### వెంటనే నిధులు విడుదల చేసి అన్ని వసతులు కల్పించాలి

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



నల్లగొండ బ్యూరో, జులై 14 (వార్తా వేదిక సూర్య )

ఉన్నత విద్యపై ఆశలతో సంక్షేమ హాస్టళ్లలో చేరిన ఎస్సీ విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తీవ్రంగా విమర్శించారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్లలో నిర్వహించిన కేవీపీఎస్ జిల్లా సర్వే సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందన్నారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటికీ నోటు పుస్తకాలు పంపిణీ చేయకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. విద్యార్థులు చదువులు ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. తినడానికి అవసరమైన కనీస సామగ్రి కూడా అందించలేని ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎలా మాట్లాడుతుందని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నోటు పుస్తకాల పంపిణీకి అయ్యే ఖర్చు కూడా భరించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉండటం విచారకరమని, అదే సమయంలో కోట్లాది రూపాయలు ఇతర ఆడంబరాలకు ఖర్చు చేయడం విద్యార్థుల పట్ల వివక్షేనని అన్నారు.

జిల్లాలోని అనేక సంక్షేమ హాస్టళ్లలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ఫిల్టర్ ప్లాంట్లు పనిచేయకపోయినా మరమ్మతులు చేయడం లేదని తెలిపారు. ఇన్వర్టర్లు ఉన్నా నిర్వహణ లేక ఉపయోగం లేకుండా పోయాయని, విద్యుత్ అంతరాయం సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బెడ్లు, పరుపులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు, పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు కూడా అనేక హాస్టళ్లలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో సమగ్ర సర్వే నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులు, ప్రజాసంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే అన్ని ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేయాలని, గత పది సంవత్సరాలుగా ఇవ్వని ప్లేట్లు, గ్లాసులు వెంటనే అందించాలని, విద్యార్థులందరికీ బెడ్లు, పరుపులు, దుప్పట్లు, దిండ్లు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

హాస్టళ్లలో సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచి, ఫిల్టర్ ప్లాంట్లను వెంటనే మరమ్మతు చేయాలని,

పనిచేయని ఇన్వర్టర్లు, విద్యుత్ వ్యవస్థలను తక్షణమే పునరుద్ధరించాలని, మరుగుదొడ్లు, స్నానాల గదులు, వంటశాలలు, భవనాల మరమ్మతులు చేపట్టి పరిశుభ్రతను మెరుగుపరచాలని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి హాస్టల్‌కు అవసరమైన బడ్జెట్ విడుదల చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించి మెనూను కచ్చితంగా అమలు చేయాలని, జిల్లా స్థాయి అధికారులు ప్రతి నెల హాస్టళ్లను తనిఖీ చేసి సమస్యలను వెంటనే పరిష్కరించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఒంటెపాక కృష్ణ, విద్యార్థులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



### ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిని వెంటనే భర్తీ చేయాలి

### చలో సచివాలయానికి వెళ్తున్న విద్యార్థి, యువజన నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, జులై 14 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో సచివాలయం కార్యక్రమానికి శాంతియుతంగా బయలుదేరిన వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల నాయకులను నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామునే పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదెపాక సాయి తేజ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక ఎంతోమంది విద్యార్థులు చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తూ అన్ని ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి--యువజన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే నిర్బంధ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నల్గొండలో అక్రమంగా అరెస్టు చేసిన వారిలో డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్, డివైఎఫ్ఐ నల్గొండ మండల కార్యదర్శి కండె యాదగిరి, కార్తీక్, రాము తదితరులు ఉన్నారని తెలిపారు.









## ఆర్టీఐ చట్టం సెక్షన్ 4ను కాలరాస్తున్న రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ

### పారదర్శకతకు మంగళం పాడిన అధికారులు

### చట్టపరమైన చర్యలకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ( ఆర్ టి ఐ ఎస్ ఎస్ ) జాతీయ అధ్యక్షులు కె. బాబురాం నాయక్ డిమాండ్

దేవరకొండ జూలై 14 (వార్తా వేదిక సూర్య):-

ప్రజాస్వామ్యంలో పౌరుడే ప్రభువు అని, ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడమే లక్ష్యంగా తెచ్చిన సమాచార హక్కు చట్టం-2005 ( ఆర్.టి.ఐ యాక్ట్ ) రంగారెడ్డి జిల్లాలో పూర్తిగా నిర్వీర్యమవుతోంది. జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని అత్యంత కీలకమైన "ఉప సంచాలకులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ" (డిప్యూటీ డైరెక్టర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ) కార్యాలయంలో చట్ట నిబంధనలను బహిరంగంగానే ఉల్లంఘిస్తున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ( ఆర్ టి ఐ ఎస్ ఎస్ ) వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు కె. బాబురాం నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కార్యాలయంలో కనీసం సమాచార హక్కు చట్టం బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని ఆయన దుయ్యబట్టారు.

?సెక్షన్ 4(1)(ఎ) ఒక అలంకార ప్రాయమా?

?ఈ సందర్భంగా ఆర్ టి ఐ ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు కె. బాబురాం నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(ఎ) (సువర్ మోటు డిస్కలోషర్ ) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ పరిధిలోని పౌర సమాచార అధికారి (పి యల్ ఓ ) మరియు మొదటి అప్పీలేట్ అధికారి (యఫ్ ఏ ఏ ) వివరాలను, వారి హోదాలను, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెద్ద బోర్డుల రూపంలో ప్రదర్శించడం చట్టరీత్యా తప్పనిసరి అని గుర్తుచేశారు. ఈ నిబంధన కేవలం ఒక సూచన కాదు, అది చట్టబద్ధమైన శాసనం. అయినప్పటికీ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ బోర్డులు కనిపించకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. సమాచారం అడిగితే ఎక్కడ తమ లీలలు బయటపడతాయోననే భయంతోనే అధికారులు కావాలనే బోర్డులను దాచిపెడుతున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు.

?పేదలు, దళిత విద్యార్థుల హక్కుల భంగం కలిగిస్తున్నారు,

?షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అనేది సమాజంలో వెనుకబడిన వర్గాలకు, దళిత విద్యార్థుల ఉపకార వేతనాలకు (స్కాలర్షిప్స్ ), వసతి గృహాల (హాస్టల్స్ ) నిర్వహణకు మరియు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు దిక్సూచి లాంటిది. రోజూ వందలాది మంది పేద ప్రజలు, చదువుకునే విద్యార్థులు తమ దరఖాస్తుల స్థితిగతులు తెలుసుకోవడానికి ఈ కార్యాలయానికి వస్తుంటారు. ఇటువంటి చోట ఆర్టీఐ బోర్డు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు సమాచారం కోసం ఏ అధికారిని కలవాలో తెలియక, దళారుల చేతిలో మోసపోతూ, కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా పౌరుల ప్రాథమిక సమాచార హక్కును కాలరాయడమేనని బాబురాం నాయక్ స్పష్టం చేశారు.

రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ( ఆర్ టి ఐ ఎస్ ఎస్ )? డిమాండ్లు మరియు చట్టపరమైన హెచ్చరిక ఏమిటంటే ?యుద్ధప్రాతిపదికన బోర్డుల ఏర్పాటు చేయాలి అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, సదరు కార్యాలయంలో పౌర సమాచార అధికారి (పి యల్ ఓ ), మొదటి అప్పీలేట్ అధికారి పూర్తి వివరాలతో కూడిన బోర్డును తక్షణమే ఏర్పాటు చేయించాలి.

బాధ్యులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలి మరియు చట్టాన్ని అమలు చేయడంలో విఫలమై, నిబంధనలను తుంగలో తొక్కిన సంబంధిత అధికారులపై తగిన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

ఒకవేళ అధికారులు తమ తీరు మార్చుకోకపోతే, తదుపరి చర్యగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో సదరు అధికారులపై సెక్షన్ 20 కింద జరిమానా మరియు క్రమశిక్షణ చర్యల కొరకు అధికారికంగా పిటిషన్ దాఖలు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత వచ్చే వరకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చట్టం సక్రమంగా అమలు అయ్యే వరకు తమ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ( ఆర్ టి ఐ ఎస్ ఎస్ ) నిరంతరం పోరాడుతుందని కె. బాబురాం నాయక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు

# నీట్-2026 పేపర్ లీకేజీ -- మోడీ ప్రభుత్వ ఘోర వైఫల్యం

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండ బ్యూరో, జులై 14 (వార్తా వేదిక సూర్య )

దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల ఆశలను మోస్తున్న నీట్-2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా , అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండిపడింది. నీట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.




ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ.. నీట్-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లో జరిగిన పేపర్ లీక్ ఘటనపై అప్పట్లోనే కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే నేడు ఇంత పెద్ద స్కాండల్ పునరావృతమైందని, పరీక్షా వ్యవస్థను కేంద్రం కోచింగ్ మాఫియాకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని ఆరోపించారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్. టి. ఏ) ను రద్దు చేయాలని లేదా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. నీట్-2026 పరీక్షను వెంటనే రద్దు చేసి, ఎటువంటి అదనపు ఫీజులు లేకుండా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపి పారదర్శకంగా మళ్లీ నిర్వహించాలని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాను వెంటనే అరెస్ట్ చేయాలని, నష్టపోయిన విద్యార్థులకు మానసిక, ఆర్థిక పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, రాష్ట్రాలకు తమ స్వంత ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని, విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.

కాక్రోక్ జనతా పార్టీ గత కొన్ని రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరవధిక దీక్ష చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. పరీక్షల రద్దుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కోరే రమేష్ , మారుపాక కిరణ్ , సైఫ్, నల్లబెల్లి జగదీష్ ఆడిల్ , నవదీప్ సాయి గోపి సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# సర్‌లో దరఖాస్తు చేసుకోవాలి



నల్గొండ టౌన్ జూలై 14 వార్త వేదిక సూర్య

సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ , మహాత్మా గాంధీ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా( సర్ )పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందనీ చెప్పారు. 2002లో చేపట్టిన తరువాత మళ్ళీ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ఇప్పుడు నిర్వహిస్తున్నాద నీ తెలిపారు.

ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు. ఎన్నికలు అంటే ఓటర్లు తప్పనిసరి. అందుకే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి.

ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు బీ ఎల్ వో లు ఇచ్చిన దరఖాస్తులు పూరించి ఇవ్వాలని చెప్పారు. లేదా ఆన్లైన్లో చేయాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టిందని చెప్పారు. చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తారని వివరించారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన ప్రయత్నం చేస్తున్నదని, ఓటర్లుగా మన బాధ్యత మనం నిర్వహించాలని చెప్పారు. చదువుకున్న వారు ఆన్లైన్ లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు, బీ ఎల్ వో లను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ సమగ్ర ఓటర్ జాబితా సవరణ గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. డా. వెంకటరమణారెడ్డి, డా. ఎల్. మధు, డా. శ్రీదేవి, డా. మ్యాచెండర్, పిట్టల శంకర్, కాసుల అజయ్ కుమార్, భోనగిరి సంతోష్ కుమార్, కరింగు వెంకన్న, డా. జీ. నరసింహ, డా. సన్వేర్ డా. అనితా కుమారి, డా. సతిరెడ్డి, డా. శ్రీనివాస్, డా. షరీఫ్, డా. రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు శాపంగా మారిన నీట్ పరీక్ష - 2026

దేవరకొండ జూలై 14 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాల ఆశలను మోస్తున్న నీట్-2026 పరీక్ష మరోసారి అవినీతి,నిర్లక్ష్యం కోచింగ్ మాఫియా అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని నీట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోదాడడజడ్చర్ల జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ నీట్-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం కేంద్ర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్. జైరాం, సబావత్ వినోద్,ఎం. నాగరాజు,కే. మహేష్ ఏ. శివ. ఎల్. అశోక్, భరత్, కార్తీక్, అభిషేక్, గోపి, జయంత్ గోవిందా రాజ్ శ్రీధర్, ప్రవీణ్ సందీప్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ ఎస్.ఈ గా బాధ్యతలు స్వీకరించిన అమరబోయిన శ్రీనివాస్ - విద్యుత్ బిసి నాయకుల మర్యాదపూర్వక కలయిక

నల్గొండ టౌన్ జూలై 14 వార్త వేదిక సూర్య



నల్గొండ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా లిఅమరబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిసి సంఘ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ బిసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్.ఈ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఈ అమరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు సిబ్బంది రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయాలను తగ్గించాలని అన్నారు. ప్రజలకు, పశువులకు మరియు విద్యుత్ శాఖ కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ బిసి సంఘ అధ్యక్షుడు, గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, లైజాన్ ఆఫీసర్ మధు, ఏ.ఏ.ఓ, కె బిక్షపతి,. జే.ఏ.వో, వి రవికుమార్, ఏ.డి.ఈ శంకరయ్య,. జే.ఏ.ఓ హరి ప్రసాద్, జి శ్రీనివాస్, ఏఈ, ఎస్ హరికృష్ణ, ఏఈ సురేష్ తదితరులు

## కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్...

### విద్యార్థినులకు యూనిఫాంల పంపిణీ -

### - కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పరిశీలన..

మహబూబ్ నగర్ బ్యూరో , జూలై 14 (వార్త వేదిక సూర్య ):





నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు యూనిఫాంలను పంపిణీ చేసి, వారి విద్యాభ్యాసం, వసతి, సంక్షేమంపై ఆరా తీశారు.

అనంతరం గ్రామ సర్పంచ్ గీతారాణి, మండల అధికారులతో కలిసి పాఠశాలలో నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విద్యార్థినులకు సకాలంలో పోషకాహారం అందేలా చూడడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, గ్రామ సర్పంచ్ గీతారాణి, ఏపీవో జ్యోతి, ఎంపీవో బద్రునాయక్, ఎంఈఓ నాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించాలి



మహబూబ్ నగర్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :

పాలమూరు యూనివర్సిటీలో నిర్వహించాల్సినటువంటి జాతీయ సెమినార్ ను పాలమూరు జిల్లాకు కాకుండా మరొక ప్రాంతమైన రంగారెడ్డి జిల్లాకు తరలించి పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి అడ్డంపడే విధంగా ఇక్కడ ఉన్నటువంటి విసి రిజిస్టర్ అధ్యాపక బృందం అడ్డుపడుతున్నారని పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాక్ వ్యవస్థాపకులు పోలే నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ యూనివర్సిటీలో ఎవరైతే వివిధ వర్సిటీలకుచెందిన వైస్ ఛాన్సర్ లో రిజిస్టర్లు సైంటిస్టులకు వారు ఉండడానికి నివాస సౌకర్యాలు లేవు అని చెప్పి యూనివర్సిటీ ప్రతిష్టను భంగం కలిగించే విధంగా ఇక్కడ వైస్ ఛాన్సర్ రిజిస్టర్ చూస్తున్నారు. ఈ యొక్క జాతీయ సెమినార్ ఇక్కడ జరిగినట్లయితే పాలమూరు యూనివర్సిటీ విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఆ యొక్క జాతీయ సెమినార్ నిర్వహిస్తే వివిధ యూనివర్సిటీల బృందాలు సందర్శించి ఈ యొక్క యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతలు పెరిగే అవకాశం ఉంది. పాలమూరు యూనివర్సిటీ నాక్ బి గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్ కి మారినట్లయితే ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు ఉపాధిపరంగా అవకాశాలు మెరుగుపడే విధంగా ఉంటాయి అలా చేయకపోక ఇక్కడున్నటు వంటి పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ రిజిస్టర్ వివిధ కారణాలు చెప్పి ఇక్కడ వసతులు లేవని పాలమూరు యూనివర్సిటీకి వచ్చినటువంటి జాతీయ సెమినార్ని ఇతర ప్రాంతాలకు తరలించి ఇక్కడ పాలమూరు యూనివర్సిటీకి అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే ఈ యొక్క సమస్యపై స్పందించి పాలమూరు యూనివర్సిటీలో జరగవలసిన జాతీయ సెమినార్ని యధావిధిగా జరిగే విధంగా చూడాలని పాలమూరు యూనివర్సిటీ ఐక్య విద్యార్థి ఆధ్వర్యంలో తెలియజేయడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాలు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధీర్, పాలమూరు యూనివర్సిటీ బీసీ సంఘం అధ్యక్షులు తాయప్ప,టిఆర్ఎస్ వి పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు కురువ భరత్ బంజారా సంఘం రాష్ట్ర నాయకులు సాయి అభినయ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శేఖర్ ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సుధాకర్, మహబూబ్ నగర్ పిడిఎస్ యు అధ్యక్షులు మారుతి ,ఎంఎస్ఎఫ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు ప్రదీప్ , తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు డబుల్ అంటూ మోసం.. అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి. జానకి

### సెంట్రల్ గవర్నమెంట్ పేరుతో నకిలీ పెట్టుబడి పథకాలపై హెచ్చరిక...

### 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచన...




మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 14 (వార్త వేదిక సూర్య ):

డబ్బులు డబుల్ అవుతాయి, 100 శాతం సురక్షిత పెట్టుబడి, సెంట్రల్ గవర్నమెంట్ గ్యారెంటీ వంటి ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతులతో అమాయకులను లక్ష్యంగా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని ఆమె హెచ్చరించారు.

ప్రభుత్వ పేర్లతో నడుస్తున్నట్లు ప్రచారం చేసే నకిలీ పెట్టుబడి పథకాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఎలాంటి ధృవీకరణ లేకుండా పెట్టుబడులు పెట్టరాదని, అధిక లాభాలు వస్తాయంటూ వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్‌ను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.

జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెంచేందుకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. అధికారిక ధృవీకరణ లేని లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ లు, యూపీఐ పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని హెచ్చరించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ డి. జానకి ప్రజలను కోరారు. ప్రజల అప్రమత్తతే సైబర్ మోసాలను అరికట్టడంలో అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ



కొల్లాపూర్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :

వీపనగండ్ల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ దొడ్ల కవిత బాల్రెడ్డి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకంతో ఆక్సిజన్ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కర్ణాకర్, వార్డు సభ్యులు కురుమయ్య, చంద్రయ్య, నరేశ్ పాల్గొన్నారు.




## బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా బర్పటి కొండల్‌కు ఘన సన్మానం

దేవరకొండ జూలై 14 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కందుకూరు గ్రామంలో 2వ సారి బీజేపీ సర్పంచిని గెలిపించుకోవాలని కార్యకర్తలు ఎంతో కష్టపడి,ప్రతిష్టాత్మకంగా తీసుకుని విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకునిగా తర్వాత గ్రామ వార్డు నెంబర్ గా మరియు విద్యా కమిటీ చైర్మన్గా పనిచేసినటువంటి పార్టీకి నిబద్ధుడైనటువంటి బరపటి కొండలు ని గెలిపించుకొని గ్రామంలో మరోసారి బీజేపీ జెండాను ఎగురవేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అభినందిస్తూ బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారితో కలిసి బరపటి కొండలు ని సన్మానం చేయడం జరిగింది

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల సేవలను కొనియాడారు

ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని బర్పటి కొండల్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా మద్దిమడుగు రామస్వామి ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానం

దేవరకొండ జూలై 14 ( వార్త వేదిక సూర్య ):-



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన అడ్వకేట్ రిటైర్డ్ టీచర్ మద్దిమడుగు రామస్వామి గారిని రాంపూరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమానికి రాంపూరం సర్పంచ్ అనిత లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, రామస్వామి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, విద్యావంతుడైన రామస్వామికి పార్టీలో కీలక బాధ్యతలు దక్కడం సంతోషకరమని, తన మేధస్సుతో పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనను సత్కరించిన సర్పంచ్ అనిత లక్ష్మణ్ గారికి, గ్రామ ప్రముఖులకు మరియు కార్యకర్తలకు రామస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

?ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత లక్ష్మణ్ గారితో పాటు శివాజీ (మాజీ సర్పంచ్), భీముడు (ఉపసర్పంచ్), గణేష్, శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ ముస్కాన్--12 నవాబ్‌పేట్‌లో ఆకస్మిక తనిఖీలు...

### బాల కార్మికులను గుర్తించిన పోలీసులు....

### బాలల సంరక్షణ గృహానికి (స్టేట్ హోమ్) తరలించారు.

### నలుగురు యజమానులపై కేసులు నమోదు..

### బాల కార్మికులను నియమిస్తే కఠిన చర్యలు: పోలీసులు

మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 14 (వార్త వేదిక సూర్య ):

ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాల కార్మికుల నిర్మూలన లక్ష్యంగా మంగళవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జీఓ) ప్రతినిధులు సంయుక్తంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలను తనిఖీ చేశారు.

తనిఖీల సందర్భంగా పలుచోట్ల బాల కార్మికులను పనిలో పెట్టుకున్నట్లు గుర్తించి వారిని రక్షించారు. అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో బాలలకు కౌన్సెలింగ్ నిర్వహించి, పునరావాసం కోసం ప్రభుత్వ బాలల సంరక్షణ గృహానికి (స్టేట్ హోమ్) తరలించారు.

బాల కార్మికులను నియమించినట్లు నిర్ధారణ కావడంతో నాలుగు వాణిజ్య సంస్థల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. కేసులు నమోదైన సంస్థల్లో చాయ్ దునియా టీ షాప్, వెంకటేశ్వర కూల్ డ్రింక్స్ ఏజెన్సీ, రాయల్ ఫుడ్ కోర్ట్, శ్రీ రామలింగేశ్వర వైన్స్ ఉన్నాయి.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, బాల కార్మికులను ఏ రూపంలోనైనా పనిలో నియమించడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, బాల కార్మికులను నియమించే వ్యక్తుల, సంస్థలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్

వనపర్తి జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :



ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని అమర చింత మండల వ్యవసాయ అధికారి అరవింద్ అన్నారు. మంగళవారం ఆయన పామిరెడ్డిపల్లిలోని రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకుని రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 56
బుధవారం
15, జులై 2026



## గొల్లపల్లిలో న్యాయ అవగాహన సదస్సు

**వనపర్తి జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**
ఏదుల మండలం గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ పగడాల సంతోషమ్మ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. వనపర్తి జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ అధికారులు బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సబ్జెస్టేషన్ పనుల పరిశీలన

**వనపర్తి జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**



అమరచింత మండలం నాగల్ కడుమూర్ గ్రామంలో నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబస్టేషన్ పనులను కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ సమక్షంలో పరిశీలించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేశ్ ముదిరాజ్, జింక రవికుమార్, లక్ష్మీకాంత్, రాజేందర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టే చేతులు... జీవితాలను కూడా కుట్టుకుంటున్నాయి!

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 14(వార్త వేదిక సూర్య ):**



ఎండైనా... వానైనా... వృత్తిని వదలకుండా, ఆత్మగౌరవాన్ని అమ్ముకోకుండా, తన చేతివృత్తినే నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తున్న ఓ శ్రమజీవి. రోజంతా కష్టపడిన తర్వాత కాసేపు తీసుకున్న ఈ విశ్రాంతి... అలసట కాదు, నిజాయితీగా బతికిన జీవితానికి నిదర్శనం. సమాజం నిలబడేది ఇలాంటి శ్రమజీవుల భుజాల మీదే. వృత్తి చిన్నది కాదు... మనసు చిన్నది కాకూడదు. శ్రమను గౌరవిద్దాం... శ్రమజీవులను మరింత గౌరవిద్దాం. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అవంతి హోటల్ ఎదురుగా కెమెరాకు చిక్కిన ఓ అద్భుతమైన జీవన దృశ్యం.

## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు..

**హైదరాబాద్‌లో శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవీందర్ రెడ్డి...**

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 14 (వార్త వేదిక సూర్య):**



నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబుపేట మండలం కారుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి బంగ్లా రవీందర్ రెడ్డి హైదరాబాద్‌కు వెళ్లి ఎంపీ మల్లు రవిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎంపీ మల్లు రవికి గజమాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా తయారు చేసిన జన్మదిన కేక్‌ను కట్ చేయించి వేడుకలను నిర్వహించారు. ప్రజా సేవలో ఎంపీ మల్లు రవి మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు విశేష సేవలు అందించాలని బంగ్లా రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ అలీ, నీల్యా నాయక్, జంగయ్య తదితరులు పాల్గొని ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్దూ సీనియర్ జర్నలిస్టుకు ఘనంగా సన్మానం



షేక్ ఫరీద్ అహ్మద్ ను సన్మానించిన ఎంజేఏ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు

**నాగర్ కర్నూల్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉర్దూ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్, జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు అల్హాజ్ షేఖ్ ఫరీద్ అహ్మద్ ముస్లింల పవిత్ర ఉమ్రాయాత్రకు వెళ్తున్న సందర్భంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మస్జిద్ ఏ మహఫుజ్ బిన్ మహఫుజ్ మస్జిద్ లో ఘనంగా సన్మానించారు. ఉమ్రా యాత్రకు వెళుతున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ముస్లిం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు ఘనంగా శాలువలు పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా పవిత్ర ఉమ్రా యాత్రకు మక్కా మదీనా లకు వెళుతున్న సందర్భంగా దేశంతో పాటు రాష్ట్రంలో ప్రధానంగా నాగర్ కర్నూల్ జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలని పలువురు ఆకాంక్షించారు. ఉమ్రా యాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అల్లాతో ప్రార్థించాలని కోరారు. ఉర్దూ దినపత్రికల సంఘం బాధ్యులు షేఖ్ యాకూబ్ బావజీర్,సీనియర్ జర్నలిస్టులు అహ్మదుల్లా ఖాన్, మహమ్మద్ సాజిద్, అబ్దుల్ హమీద్ ఖాన్, మహమ్మద్ జాకీర్, సయ్యద్ రబ్బాని ల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ సాదిక్, అబ్దుల్ రహీం, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ వసీమ్, మహమ్మద్ సమీర్, మహమ్మద్, మహమ్మద్ నూరుల్ హఖ్ , హాఫీజ్ మొహమ్మద్ ఓవైస్, డెస్క్ జర్నలిస్ట్ డెస్క్ జర్నలిస్ట్ మహమ్మద్ అఫ్రోజ్, మాహమూద్ తదితరులు సీనియర్ జర్నలిస్ట్ షేఖ్ ఫరీద్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో... ఉర్దూ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్, జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు అల్హాజ్ షేఖ్ ఫరీద్ అహ్మద్ ను మిలాద్ కమిటీ,వక్ఫ్ కాంప్లెక్స్ టేనెంట్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోవక్ఫ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు నాసర్ మోహియోద్దీన్,మున్సిపల్ కౌన్సిలర్ మొహమ్మద్ నిజామ్,మీలాద్ కమిటీ అధ్యక్షుడు షేఖ్ యాకూబ్ బావాజీర్, సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సాదిక్ పాషా, టేనెంట్స్ అసోసియేషన్ బాధ్యులు మహమ్మద్ అలీం, సయ్యద్ అహ్మద్ వివిధ ముస్లిం సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు





**దివిటిపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి,...**

**బందోబస్తు సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్.. అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశం..**

**సీఎం పర్యటనకు 450 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 14 (వార్త వేదిక సూర్య ):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గ్రామంలోని అమర రాజా గిగా కారిడార్‌లో ఏర్పాటు చేసిన సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవం, ప్లాంట్ సందర్శన, బహిరంగ సభలో పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది.

ఈ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి. జానకి, హెలిప్యాడ్, ప్రారంభోత్సవ వేదిక, సమావేశ ప్రాంగణం, వీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు తదితర భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విధులకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించి, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను అత్యంత అప్రమత్తతతో, సమన్వయంతో నిర్వర్తించాలని ఆదేశించారు.

ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక సంస్థ ప్రారంభోత్సవం కావడంతో భద్రతా పరంగా ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని ఎస్పీ స్పష్టం చేశారు. వీఐపీల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, ప్రవేశ--నిష్క్రమణ ద్వారాలు, సమావేశ ప్రాంగణంలో విధులు నిర్వహించే సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు కోసం మొత్తం 450 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. వీరిలో జిల్లా ఎస్పీ--1, అదనపు ఎస్పీ--1, డీఎస్పీలు--4, ఇన్‌స్పెక్టర్లు--17, ఎస్ఐలు--37, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు--86, పోలీసు కానిస్టేబుళ్లు--286, హోంగార్డులు--18 మంది ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సూచించారు.

# కలెక్టర్‌కు అద్దె వాహన యజమానుల సంఘం వినతి

**ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.**

**నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ నెల15 తేదీన ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవలు నిలిపివేత**



**నాగర్ కర్నూల్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలోని కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ కు అద్దె వాహన యజమానుల సంఘం వినతి తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలకు గత అనేక సంవత్సరాలుగా అద్దె ప్రాతిపదికన వాహనాలను సమకూరుస్తున్న వాహన యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2017 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అద్దె వాహనాల హైర్ ఛార్జీలలో ఎలాంటి పెంపు జరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జిల్లా అధ్యక్షులు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ...., గత తొమ్మిది సంవత్సరాల కాలంలో డీజిల్ ధరలు గణనీయంగా పెరిగాయని, వాహనాల విడిభాగాల ధరలు, మరమ్మతుల ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియం, టైర్లు, ఇంజిన్ ఆయిల్, డ్రైవర్ల వేతనాలు, నిర్వహణ వ్యయాలు తదితర అన్ని ఖర్చులు పలుమార్లు పెరిగినప్పటికీ, ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న అద్దె వాహనాల బిల్లులు మాత్రం ఇప్పటికీ 2017 నాటి రేట్లకే పరిమితమై ఉన్నాయని తెలిపారు. దీంతో వాహనాల నిర్వహణ భారంగా మారి, వాహన యజమానులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు.

అదేవిధంగా, గత రెండు సంవత్సరాలుగా అద్దె వాహనాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. బ్యాంకు రుణాల ఈఎంఐలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఇన్సూరెన్స్ చెల్లింపులు, పన్నులు, డ్రైవర్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక మంది వాహన యజమానులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో అద్దె వాహన యజమానుల సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 15వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తున్న అద్దె వాహనాల సేవలను నిలిపివేయాలని, నిరసన కార్యక్రమాలు తెలియజేయునట్లు నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని అద్దె వాహనాల హైర్ ఛార్జీలను ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, అలాగే గత రెండు సంవత్సరాలుగా వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను అత్యవసరంగా విడుదల చేసి వాహన యజమానులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అద్దె వాహన దారుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తే ప్రభుత్వ సేవలకు యథావిధిగా సహకరిస్తామని, లేనిపక్షంలో అద్దె వాహనాల సేవలను నిలిపివేయడం తప్ప తమకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు.


ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్, వైస్ ప్రెసిడెంట్ శంకర్, సభ్యులు బాలరాజ్ గౌడ్, నరేందర్, సందీప్, రామకృష్ణ, శ్రీధర్ తదితర అద్దె వాహన యజమానుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవి జన్మదినం సందర్భంగా అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 14(వార్త వేదిక సూర్య )**
ఎంపీ మల్లు రవి జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని శ్రీ సత్తేశ్వర అనాథ మానసిక వికలాంగుల సేవా



ఆశ్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మగాళ్ల బుగ్గన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మగాళ్ల బుగ్గన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ మల్లు రవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని నిరుపేదలు, అనాథలకు సేవ చేయడం ఎంతో గొప్ప కార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మగాళ్ల హన్మంత్, ఆశు బేగ్, భీమగాళ్ల నర్సిములు, బి. శివ, అనుపటి యాదగిరి తదితరులు పాల్గొని ఆశ్రమంలోని వారికి అన్నదానం నిర్వహించారు.



# మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



## శ్వాసనాళంలో దాగి ఉన్న ఆట వస్తువు ఈల ను విజయవంతంగా తొలగించి బాలుడి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్ వైద్యులు

**నాగర్ కర్నూల్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పులిజాల గ్రామానికి చెందిన అనిల్, న్యుమోనియాతో బాధపడుతున్న అధునాతన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల ద్వారా శ్వాసనాళంలో దాగి ఉన్న ఆట వస్తువు ఈల గా గుర్తించి,విజయవంతంగా తొలగించారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్పటికీ, పదేపదే యాంటీబయాటిక్స్ వాడినప్పటికీ, ఈ బాలుడికి నిరంతర దగ్గు, జ్వరం మరియు పదేపదే న్యుమోనియా వస్తూనే ఉండడంతో అతని ఆరోగ్యం మరియు జీవన నాణ్యత తీవ్రంగా దెబ్బతింది. క్లిష్టమైన శ్వాసనాళ సంబంధిత వ్యాధులను ఆపరేషన్ లేకుండానే, బ్రోంకోస్కోపిక్ పద్ధతుల ద్వారా చికిత్స చేయడంలో యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ బృందం నైపుణ్యాన్ని ఈ విజయవంతమైన ఫలితం తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. యుగంధర్ భట్టు, డాక్టర్ కలాధర్ ,అనస్థటాలజిస్ట్ డా. విక్రమ్ మరియు బృందం, డా. కళాధర్ , వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన సైలెన్స్ ర్ లో చేరిన పామును రక్షించిన స్నేక్ క్యాచర్ వంశీ

**నాగర్ కర్నూల్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్క్ ఉన్న ఒక ద్విచక్ర వాహనం వెనుక సైలెన్స్ ర్ పైభాగంలోకి అకస్మాత్తుగా ఒక పాము దూరింది. మోటార్ బైక్‌లో పాము ఉన్న విషయాన్ని గమనించిన వాహనదారుడు, స్థానికులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా,వెంటనే స్థానిక స్నేక్ క్యాచర్ వంశీకి సమాచారం అందించారు. చాకచక్యంగా రెస్క్యూ: సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న స్నేక్ క్యాచర్ వంశీ, మోటార్ బైక్ విడిభాగాల మధ్య ఇరుక్కుపోయిన పామును అత్యంత నైపుణ్యంతో, వాహనానికి గానీ, పాముకు గానీ ఎలాంటి గాయం కాకుండా సురక్షితంగా బయటకు తీశారు. పట్టుకున్న పామును జాగ్రత్తగా ప తీసుకున్న వంశీ, వేడి నుంచి దానికి ఉపశమనం కలిగించేందుకు నీళ్లు పోసి దాహార్తిని తీర్చారు. అనంతరం దానిని సురక్షితమైన అటవీ ప్రాంతంలో వదిలిపెట్టేందుకు తరలించారు. వంశీ సమయస్ఫూర్తితో, ధైర్యంతో పామును పట్టుకోవడంతో స్థానికులు, వాహన దారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకుండా కాపాడిన స్నేక్ క్యాచర్ వంశీని స్థానికులు అభినందించారు.

## జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**డయల్ 100 కాల్స్ పట్ల నిర్లక్ష్యానికి తావులేదు.**

**సైబర్ మోసాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి.**

**జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐ.పి.ఎస్**

**నాగర్ కర్నూల్ జులై 14 ( వార్తా వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లాలో నమోదవుతున్న వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్,ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, మిస్సింగ్ కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అమలు చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యంతో చేపట్టి, అదృశ్యమైన వారి ఆచూకీ త్వరితగతిన గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ/ఎస్టీ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన గడువుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని పేర్కొన్నారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సకాలంలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఫేక్ నెంబర్ ప్లేట్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందేలా ప్రతి కాల్‌ను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు సాయి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బుర్రి శ్రీనివాస్, సీఐలు అశోక్ రెడ్డి, శంకర్, నాగరాజు, భీమ్ కుమార్, మహేష్, రఘువీరారెడ్డి, చంద్రయ్య,పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
https://epaper.vaarthavedhikasurya.com

## యువతకు ఉద్యోగాలు కల్పించడంలో
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

- ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి సిపిఎం
- ఉద్యోగాల భర్తీకై జరిగే "రేపు ఇందిరా పార్క్ వద్ద సిపిఎం మహాధర్నా జయప్రదం చేయండి
- జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




**రామన్నపేట జులై 14 (వార్తా వేదిక సూర్య)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ విమర్శించారు. వెల్లంకి గ్రామంలో కూరెళ్ళ నర్సింహాచారి అధ్యక్షతన జరిగిన సిపిఎం రామన్నపేట మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఒకవైపు నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే, మరోవైపు ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రతి ఏడాది లక్షలాది మంది యువత చదువులు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా, తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. ఉద్యోగాల భర్తీలో జాప్యం, నియామక ప్రకటనల్లో ఆలస్యం, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన, నిరాశకు గురవుతోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు బీజేపీ ప్రభుత్వం తక్షణమే వేయాలని. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికెషన్స్ ఇచ్చి భర్తీ చేయాలి. ఈ నేపథ్యంలో జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు జంపాల అండాలు, కందుల హనుమంతు, మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్, గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, నాగటి ఉపేందర్, బొడిగే రజిత, తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు, గోగు లింగస్వామి, జోగుల ధనలక్ష్మి, కొమ్ము అంజమ్మ, నాగటి లక్ష్మణ్, అప్పం సురేందర్, ఆముద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు




## వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ నర్సయ్య



**మోత్కూరు, జులై 14 ( వార్త వేదిక సూర్య):** ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయని మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యాచ్ ది రైన్ నినాదంతో ఇంకుడు గుంతల సోక్ పిట్ ఆవశ్యకత భూగర్భ జలాల సంరక్షణ, నీటి పునర్వినియోగం అంశాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నీటి వృధా నువ్వు నివారించడం ప్రతి పౌరుడి బాధ్యత అని భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు నేటి సంరక్షణ పై అవగాహన పెంపొందించుకొని, ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని కోరారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి తమ కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, మున్సిపల్ ఇంచార్జీ మేనేజర్ షాబాజ్ , పట్టణ ప్రణాళిక అధికారి వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, నిఖిల్, కిరణ్, కురిమిళ్ళ రాములు, ఉపాధ్యాయులు, , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి





**మోత్కూరు, జులై 14 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పాలడుగు ప్రభుత్వ పాఠశాలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాలలో 62 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు కావొస్తున్న నేటికి విద్యార్థులకు పూర్తి స్థాయిలో యూనిఫామ్ అందించలేదన్నారు. ప్రస్తుతం 8 వ,తరగతి వరకు ఉన్నప్పటికీ, నలుగురు ఉపాధ్యాయులు 5 గదులలో 8వ,తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన అల్పాహార పథకం కేవలం మాటలకే పరిమితమైందని, మధ్యాహ్న భోజనం పథకంలో పెరిగిన ధరకు అనుగుణంగా ఏజెన్సీలకు బిల్లులు పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, దడిపల్లి ప్రభాకర్ ,వెండి యాదగిరి,శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య పాల్గొన్నారు.

## సచివాలయ ముట్టడికి పిలుపు నేపథ్యంలో నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం




**రామన్నపేట జులై 14( వార్తా వేదిక సూర్య ) :** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర చేపట్టిన సచివాలయ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న నాయకులను, కార్యకర్తలను రామన్నపేటలో పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు. అలాంటి హక్కును కాలరాస్తూ విద్యార్థి నాయకులను నిర్బంధిం చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వాటిపై స్పందించకుండా ఉద్యమాలను అణచివేయడానికి ప్రయత్నించడం బాధాకరం అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక చదువులకు దూరం దూరమవుతున్నారు కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నాణ్యమైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గం అరెస్టులతో మా ఉద్యమాలను ఆపలేరు వెంటనే 11 వేలకోట్ల బకాయిల నీటిని ఏకకాలంలో విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఉద్యమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇలాంటి అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని, విద్యార్థుల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత మండల నాయకులు అప్పం అభిరుప్ మామిడి నవీన్ పిట్టల నవీన్ బూడిది ఆదిత్య పాల్గొన్నారు.

## మండలంలో ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ



**రామన్నపేట జూలై 14 (వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండలంలోని హరిజనవాడ కాలనీలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎన్నికల ఎన్యుమరేషన్ ఫారాలను నింపి ఎన్నికల శాఖ సీనియర్ అసిస్టెంట్ రమావత్ వినీతాబాయి, బూత్ లెవల్ ఆఫీసర్ (దీూా) మేడి లలితలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య, సురేందర్ రావు, పంచాయతీ బిల్ కలెక్టర్ నకిరేకంటి రాములు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ధర్నా




**భువనగిరి టౌన్ జూలై 14,( వార్తా వేదిక సూర్య ) :** పి ఆర్ సి డి ఎ. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి ఆర్ సి.డి ఎ లు,పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన సందర్భంగా ఉపాధ్యాయల న్యాయ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ఉపాధ్యాయలు నిరసన చేయక తప్పని పరిస్థితి ఉంది పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకుని, 51/% ప్రకటించాలి ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల కు డిమాండ్ ఈ కుబెర్లో పేరుకు పోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి. భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలి. 6.డిఏల ప్రకటన విషయంలో కదలిక లేదు. ఒక్కొక్క ఉద్యోగి ఉపాధ్యాయులు ఆర్థికంగా విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. డిఎలు వెంటనే ప్రకటించాలి. పెన్షనర్స్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి. కేజీబీవీ, ఎస్ఎస్ఎ మహిళా ఉపాధ్యాయుల, సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎం టి ఎస్ ను అమలు చేయాలి.

మోడల్ స్కూల్ విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన 190 జీవో అమలు మిగతా డిపార్ట్మెంట్ పూర్తి చేసిన విద్యాశాఖ ఇంకా కూడా పెండింగ్లో పెట్టింది. అప్పీల్ చేసుకున్న అందరికి ఉత్తర్వులు ఇవ్వాలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ. ఓ పి ఎస్ అమలు చేయాలి. సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ ఎల్ పి వెనక్కి తీసుకోవాలి. మ్యానిఫెస్టో ఉన్నా సిపిఎస్ రద్దు అంశంను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి, అందరికి పాత పెన్షన్ అమలు చేయాలి. అన్ని రకాల గురుకుల ఆశ్రమ,ఎయిడెడ్ పాఠశాలల సమస్యలతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి. ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు 40% మార్కులు అర్హత గా నిర్ణయం చేయాలి. 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. ఆర్థిక,ఆర్థికేతరవిషయాలపై కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా విస్మరిస్తుం ది. జూన్ రెండు నుంచి హెల్త్ కార్డులు అమలు చేస్తామని చెప్పి మే నెల శాలరీ లో వాటా కోత విధించడం జరిగింది. ట్రస్ట్ ఏర్పాటు అసంబద్ధంగా ఉంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో ఉన్న అన్ని సంఘాలు ట్రస్ట్ లో ఉండాలి మార్గదర్శకాలు పూర్తి అయిన తర్వాతే వాటా కట్ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల మౌలికవసతులు కల్పన జూలై మొదటి వారంలోనే గ్రాంట్స్ రిలీజ్ చేయాలి. ఉపాధ్యాయుల వార్షిక ప్రమోషన్ ట్రాన్స్ఫర్ క్యాలెండర్ను విడుదల చేయాలి. ఈ విషయాలపై సంబంధిత అధికారులకు ఎన్ని ప్రాతినిధ్యాలు చేసిన ప్రయోజనం లేదు. తమరి ద్వారా సమస్యల పరిష్కారం కు చొరవచూపాలి. సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ధర్నా కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరిగింది సమస్యల పరిష్కారం లో చొరవ చూపకపోతే ఆగస్టు 1 రోజు రాష్ట్రంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ రాష్ట్ర బాధ్యులు సీవీ శ్రీనివాస్, కొత్తకొండ శ్రీధర్, పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, జిల్లా బాధ్యులు జెనీ వెంకటేశ్వర్లు పలుగురాళ్ళు పలుగుల రాజు ఉట్కూర్తి లక్ష్మణ, శ్రీనివాస్ వివిధ మండలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

# పైల్వాన్ పురం జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రహరి గోడను నిర్మించాలి

- సిపిఎం డిమాండ్

**వలిగొండ: జూలై 14 ( వార్తావేదిక సూర్య )** పైల్వాన్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించా లని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల పరిధిలో పైల్వాన్ పురం,టేకుల సోమారం, రెడ్ల రేపాక, గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల సర్వే నిర్వహించారు ఈ సందర్భం గా సిపిఎం మండల కార్యదర్శి స్వామి మాట్లాడు తూ పైల్వాన్ పురం గ్రామంలో 2003 సంవ త్సరంలో నిర్మాణం చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నేటికీ ప్రహరీ గోడను నిర్మిం చలేదని వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా టేకులసోమారం గ్రామంలో ఉన్నత పాఠశాల మరియు ప్రైమరీ పాఠశాలకు ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉందని వెంటనే ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ యూనిఫామ్స్ ఇవ్వలేదని వెంటనే విద్యార్థులందరికీ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి స్కూళ్ల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైల్వాన్ పురం ప్రైమరీ పాఠశాలలో శిథిల వ్యవస్థకు చేరిన కోట బురుజును



మరమ్మత్తులు చేయడమా లేక పూర్తిగా తొలగి ంచడం వెంటనే చేయాలని విద్యార్థులకు ఎలా ంటి నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చీరక శ్రీశైలం రెడ్డి, పహిల్వాన్ పురం టేకుల సోమారం గ్రామాలకు శాఖ కార్యదర్శులు బొడ్డుపల్లి బిక్షపతి, చేగూరి నగేష్, రేపాక ముత్యాలు, బందారపు ధనంజయ,వట్టిపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్ పర్సన్



**మోత్కూరు జూలై 14 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ నూనెముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో బర్త్డే కేక్ కట్ చేయించి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 56 || బుధవారం జులై 15, 2026




# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ మనందరి బాధ్యత

- బేండే స్వరూప లాల్ రాజ్
- 25వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ





**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నులిపురుగుల (నట్టల) నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక 25వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ బేండే స్వరూప లాల్ రాజ్ హాజరై పిల్లలకు మందులు వేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. చిన్న పిల్లల ఆరోగ్య బాధ్యత మనందరి పైన ఉ ందన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకునేటప్పుడు వారి చేతి గోళ్లలో మట్టి చేరి, ఆ చేతులను నోట్లో పెట్టుకోవడం ద్వారా బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వివరించారు. ఈ సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా నులిపురుగుల నివారణ మందులు అందజేస్తోందని తెలిపారు. చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు వెంటనే అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో 25వ వార్డు అంగన్వాడీ టీచర్ నీలా లలిత, నాయకులు నాకోటి రాము, సాలవేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి



**మోత్కూరు, జూలై 14 ( వార్త వేదిక సూర్య):** చదువులను మధ్యలో మానేసిన నిరుద్యోగ యువతీ యువకులకు ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఓపెన్ టెన్త్ ,ఇంటర్ పరీక్ష కేంద్రం కోఆర్డినేటర్ బత్తిని రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓపెన్ టెన్త్ ఇంటర్ చేరాలనుకునే యువతీ, యువకులు వారు చదువును మధ్యలో మానేసిన సర్టిఫికెట్, రెండు పాస్ ఫోటోలు తీసుకురావాలన్నారు. ఈ అవకాశం ఈనెల 28 వరకు గడువు ఉందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గర్భిణీ స్త్రీలకు చీరల పంపిణీ



**మోత్కూరు, జూలై 14 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, స్థానిక నాయకులు పురుగుల నర్సింహ్మా, బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమ్మయ్య, అన్నెపు పద్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 16న జరిగే శాలివాహనులు నిర్వహించే బోనాల పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలి



**మోత్కూరు, జూలై 14 ( వార్త వేదిక సూర్య):** ఆషాడమాసం పురస్కరించుకొని శాలివాహన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం (లోయర్ ట్యాంక్ బండ్ ) వద్ద బోనాలను సమర్పిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారుపాక బిక్షపతి తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను మోత్కూరులో స్థానిక శాలివాహన సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహనులు విద్య ,వైద్య రాజకీయ రంగాలలో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా శాలివాహనులు ఐక్యంగా ఉండి రాజకీయనేతలుగా రాణించాలని కోరారు. ఈ నెల 16న జరిగే ఈ బోనాల సమర్పించే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శాలివాహనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేతరాశి అంజయ్య, మండల , పట్టణ అధ్యక్షులు నరకుడుబిందెల శ్రీను, నిలిగొండ నర్సయ్య, మండల నాయకులు రాధారపు రమేష్, నిలిగొండ అశోక్ ,నిలిగొండ సుధాకర్, నిలిగొండ మహేష్, యువజన విభాగం అధ్యక్షులు మారుపాక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పేద యువకునికి ఆర్థిక సహాయం అందజేసిన గొప్ప లింగా రెడ్డి



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ గువ్వ రమేశ్ కుమారుడు గువ్వ శ్రీధర్ (సిద్ధులు) ఇటీవల పాముకాటుకు గురై లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని మంగళవారం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను విజయ ఫార్మ అధినేత, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్ప లింగా రెడ్డి మంగళ వారం నాడు ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరుప్పల మల్లేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వార్డు సభ్యులు ధ్యాన బోయిన నవీన్ ముదిరాజ్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గొప్ప కొండల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు తొలి చుక్క బల రాం, తదితరులు ఉన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు



**అడ్డగూడూర్ జూలై 14(వార్త వేదిక సూర్య ):** ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజు వేడుకలను అడ్డగూడూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించి, భారీ గజమాల వేసి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యేకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనగాం జిల్లా ప్రధాన ఆస్పత్రి రక్త నిధి కేంద్రం వారి సహకారంతో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనపై చూపించిన అభిమానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా వైద్య శిబిరాలు, పండ్లు పంపిణీ వంటి సేవ కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ విమల, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, కేసారపు శ్రీనివాస్ రెడ్డి, పూజారి నర్సయ్య గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినకుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి

- భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించిన జగ్గారెడ్డి
- పోచయ్యకు శాలువా కప్పి సన్మానించిన జగ్గారెడ్డి





**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య, జులై 14:** కుంగ్ ఫూ కరాటే కటాలో అద్భుతమైన ప్రదర్శన చూపినందుకు, కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించినందుకు 1,212 బృందానికి గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ ప్రదర్శన జరిగింది. మూడు రోజుల క్రితం అధికారికంగా రికార్డును ధృవీకరిస్తూ సర్టిఫికెట్లను లండన్ నుంచి పంపించారు. ఈ ప్రదర్శనలో సంగారెడ్డి జిల్లాకు చెందిన కుంగ్ ఫు మాస్టర్ పోచయ్య తో పాటు అతని శిష్య బృంద సభ్యులు పాల్గొన్నారు. కుంగ్ ఫూ క్రీడకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలిసారిగా పోచయ్య బృందం ఈ అరుదైన ఘనతను సాధించింది. గతంలో ఉన్న ప్రపంచ రికార్డు వీరు బద్దలు కొట్టారు. గతంలో గంటలో 600 మంది కలిసి 30 30 సార్లు కటా ప్రదర్శించారు. ప్రస్తుతం బృందం కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని పోచయ్య కలిశారు. తాము నెలకొల్పిన రికార్డు గురించి ఆయనకు వివరించారు. అభినందించు ఈ విషయమై సంతోషం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి, పోచయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

- ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు, జూలై 14 (వార్త వేదిక సూర్య) :** మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సామేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కార్యకర్తల నాయకుల ఆనందోత్సవాల మధ్య సామేల్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తెలంగాణ ఉద్యమకారునని, 24 ఏళ్లుగా మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించానని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలందరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. తాను మాట ఇస్తే మాట తప్పే మడమ తిప్పే ప్రసక్తే ఉండదని తేల్చి చెప్పారు. తన జన్మదినోత్సవానికి వచ్చిన మండల పట్టణ నాయకులందరికీ సామేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మండల,పట్టణ కాంగ్రెస్, అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్,గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పోచం జగన్, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి,, మహిళ పట్టణ మండల అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, బయ్యని రాజు, ఎడ్లభగవంత్, పల్లపు సమ్మయ్య, సుంకిశాల అనిల్, సోషల్ మీడియా పట్టణ మండల కన్వీనర్లు పాలోజు శేఖరాచారి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ రోడ్డు పరిశీలించిన అధికారులు



**మోత్కూరు, జూలై 14 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గత కొద్ది రోజులుగా నడుస్తున్న మినీ ట్యాంక్ బండ్ రోడ్డు పనులను మంగళవారం సాగునీటిపారుదల ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు కట్ట లోపల నుంచి ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ నుంచి తాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేశారని, అది పగిలిపోయి నీరు లీకేజీ కావడం వల్ల పెద్ద ఎత్తున మడుగు కావడంతో తాము ఎన్నిసార్లు మరమతు చేసినప్పటికీ నిలవలేదని తెలిపారు. సాగునీటి పారుదల శాఖ చెరువులకు కట్టలకు ఇతర పనులు చేసే ముందు ఆర్. డబ్ల్యూ ఎస్ గాని, ఇతర శాఖలు గాని (ఎన్ ఓ సి ) అనుమతి తీసుకోవాలని లేనిపక్షంలో తమ ఆస్తులను భంగం కలిగించడం, కలిగించడం జరిగితే కఠినమైన చర్యలు చేపడతామని ఎస్ ఈ. ఈ ఈ లు హెచ్చరించారు. అనుమతి తీసుకోకుండా ఆర్. డబ్ల్యూ ఎస్ శాఖ వారు నిర్వహించే భగీరథ తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం వల్ల, సాగు నీటిపారుదల శాఖ సుమారు కోటి రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. తద్వారా రైతులు, ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ఒక దశలో భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ఏ శాఖ అయినప్పటికీ చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ మినీ ట్యాంక్ బండ్ మరమ్మతుల పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఈ విక్రమ్, లస్కర్లు ,వర్క్ ఇన్స్పెక్టర్లు, గుత్తేదారు ఉన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**